ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ: 01.03.2026 సమయం: 19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. ప్రధానమంత్రి నరేంద్రమోదీ తమిళనాడు, మదురైలో 4 వేల 400 కోట్ల రూపాయల విలువైన పలు ప్రాజెక్టులకు శంకుస్థాపనలు చేశారు. వీటిలో మూడు కొత్త ఆకాశవాణి ఎఫ్ఎం రిలే ట్రాన్స్ మిటర్లను కూడా ప్రారంభించారు.

2. న్యాయ వ్యవస్థపై ప్రజల్లో నమ్మకం, గౌరవం క్రమంగా పెరుగుతున్నాయని వారికి సకాలంలో న్యాయం అందించడం అత్యవసరమని భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ పేర్కొన్నారు.

3. రైతుల ప్రయోజనాల కోసం కేంద్ర ప్రభుత్వం రెండు ప్రధాన సంస్కరణలను అమలు చేయడానికి సిద్ధంగా ఉందని కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ తెలిపారు.

4. కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్ లో భారత్, వెస్టిండీస్ జట్ల మధ్య జరుగుతున్న మ్యాచ్ లో భారత్ టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకుంది.

**PM MADHURAI (EARLY)**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈ మధ్యాహ్నం తమిళనాడులోని మదురైలో 4 వేల 400 కోట్ల రూపాయలకు పైగా విలువైన పలు ప్రాజెక్టులకు, ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా జరిగిన బహిరంగ సభలో ప్రధానమంత్రి మాట్లాడుతూ... ఈరోజు తమిళనాడు అభివృద్ధి ప్రస్థానంలో ఒక గర్వించదగ్గ అధ్యాయమని కొనియాడారు. కుంభకోణం, యెర్కాడ్,

వెల్లూరులలో మూడు కొత్త ఆకాశవాణి ఎఫ్ఎం రిలే ట్రాన్స్ మిటర్లను ప్రధానమంత్రి ప్రారంభించారు. ఇవి రాష్ట్రంలోని పలు జిల్లాల్లో ప్రాంతీయ కవరేజీని విస్తరించడంతో పాటు నిరంతర ఎఫ్ఎం ప్రసారాలను అందుబాటులోకి తెస్తాయని తెలిపారు.

**PM---AKASHWANI**

ఈరోజు ప్రారంభించిన ప్రాజెక్టులు రవాణా వ్యవస్థను మెరుగుపరచడమే కాకుండా ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేస్తాయని, ఉపాధి అవకాశాలను పెంచి లక్షలాది మంది జీవితాలను మారుస్తాయని నరేంద్ర మోది ఆశాభావం వ్యక్తం చేశారు. రైతులు తమ ఉత్పత్తులను మార్కెట్లకు చేరవేయడానికి మెరుగైన రహదారులు, పర్యాటకులు, యాత్రికుల కోసం సులభతరమైన ప్రయాణం, వ్యాపారాల కోసం వేగవంతమైన రవాణా సౌకర్యాలు ఈ ప్రాజెక్టుల ద్వారా లభిస్తాయనీ ఈ సందర్భంగా ప్రధానమంత్రి తెలియజేశారు.

**PM---PROJECT**

NSD

**REV.P. - PUDUCHERRY VISIT**

అంతకుముందు, పుదుచ్చేరిలో 2 వేల 700 కోట్ల రూపాయలకు పైగా విలువైన అభివృద్ధి ప్రాజెక్టులకు ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈరోజు శంకుస్థాపన చేసి, జాతికి అంకితం చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ప్రధానమంత్రి ప్రసంగిస్తూ.. ఆధ్యాత్మిక, పర్యావరణ, ఆరోగ్య పర్యాటక రంగాల్లో పెట్టుబడుల ద్వారా పుదుచ్చేరిని మరింత అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని పేర్కొన్నారు. పుదుచ్చేరి ప్రభుత్వం తలసరి ఆదాయం పెరగడం, దేశంలోనే అత్యధిక సామాజిక సూచిక స్కోరును సాధించడాన్ని ప్రధాని కొనియాడారు. డబుల్ ఇంజిన్ ప్రభుత్వం కేంద్రపాలిత ప్రాంత ప్రభుత్వం అభివృద్ధికి మరింత వేగాన్ని అందిస్తుందని అన్నారు.

**PM-ON-PUDUCHERRY**

కాలుష్యాన్ని తగ్గించడంలో 'పీఎం ఈ-బస్ సేవా' పథకం కింద ప్రవేశపెట్టే ఎలక్ట్రిక్ బస్సులు కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు.

**PM-MODI-ON-E-BUS**

NSD

**CJI - JUDICIARY**

న్యాయ వ్యవస్థపై ప్రజల్లో నమ్మకం, గౌరవం క్రమంగా పెరుగుతున్నాయని వారికి సకాలంలో న్యాయం అందించడం అత్యవసరమని భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్‌లోని తిరుపతి రూరల్ మండలం దామినేడు వద్ద 14.44 ఎకరాలలో, 120 కోట్ల రూపాయల అంచనా వ్యయతో నిర్మించనున్న కొత్త జిల్లా కోర్టుల భవన సముదాయానికి ఆయన ఈరోజు శంకుస్థాపన చేశారు. న్యాయం అందించడం అనేది కేవలం న్యాయమూర్తుల బాధ్యత మాత్రమే కాదని, న్యాయవాదులు కూడా ఇందులో విడదీయలేని భాగమని ఆయన స్పష్టం చేశారు. బెంచ్, బార్ అనేవి ఒకే సంస్థకు ఉన్న రెండు చేతులు వంటివని, అవి ప్రత్యర్థులు కాదనీ అన్నారు.

NSD

**PREZ - LAKHPATI BITIYA YOJANA**

రాష్ట్రపతి ద్రౌపది ముర్ము రేపు ఢిల్లీ లోని ఇందిరా గాంధీ ఇండోర్ స్టేడియంలో 'ఢిల్లీ లఖ్‌పతి బిటియా యోజన'ను ప్రారంభిస్తారు. ఈ పథకం కింద ఆడపిల్లల పేరు మీద దశలవారీగా మొత్తం 56 వేల రూపాయలను డిపాజిట్ చేస్తారని ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖా గుప్తా తెలిపారు. వడ్డీతో కలిపి బాలికకు 21 ఏళ్లు వచ్చేసరికి ఈ మొత్తం లక్ష రూపాయలకు పైగా మెచ్యూరిటీ విలువను పొందుతుందని ఆమె వివరించారు. ప్రస్తుతం ఉన్న 'లాడ్లీ' పథకాన్ని సవరించి, 'ఢిల్లీ లఖ్‌పతి బిటియా యోజన'గా మార్చినట్లు వెల్లడించారు.

NSD

## MUSSOORIE-SHIVRAJ CHOUHAN

రైతుల ప్రయోజనాల కోసం కేంద్ర ప్రభుత్వం రెండు ప్రధాన సంస్కరణలను అమలు చేయడానికి సిద్ధంగా ఉందని కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ తెలిపారు. వీటిలో కొత్త విత్తన చట్టం, సవరించిన పురుగుమందుల చట్టం ఉన్నాయి. ఉత్తరాఖండ్‌లోని ముస్సోరీలో జరిగిన విలేకరుల సమావేశంలో మంత్రి ఈ విషయాలను వెల్లడించారు. ప్రభుత్వం ఒక ప్రధాన డిజిటల్ ప్లాట్‌ఫామ్‌ను కూడా ఆధునీకరిస్తున్నట్లు మంత్రి తెలిపారు.

"ఏక్ భారత్" చొరవ కింద, రైతులు తమకు కావాల్సిన సమాచారాన్ని ఒకే చోట పొందేలా AI ఆధారిత వ్యవస్థను అభివృద్ధి చేసినట్లు శివరాజ్ సింగ్ పేర్కొన్నారు.

బైట్ ... **SHIVRAJ SINGH CHOUHAN**

సాంకేతికత, బలమైన చట్టాల ద్వారా రైతులను శక్తివంతం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని, దీని ద్వారా వ్యవసాయ ఉత్పత్తి పెరగడమే కాకుండా రైతుల ఆదాయం కూడా మెరుగుపడుతుందని మంత్రి చౌహాన్ స్పష్టం చేశారు.

NSD

**PM - CANADA PM TALKS**

ప్రధానమంత్రి నరేంద్రమోదీ, కెనడా ప్రధానమంత్రి మార్క్ కార్నీ రేపు న్యూఢిల్లీలోని హైదరాబాద్ హౌస్‌లో ప్రతినిధి స్థాయి చర్చలు జరుపుతారు. భారత్-కెనడా వ్యూహాత్మక భాగస్వామ్యంలో భాగంగా వివిధ రంగాల్లో ఇప్పటివరకు సాధించిన పురోగతిని ఇరువురు నేతలు సమీక్షిస్తారు. వాణిజ్యం, పెట్టుబడులు, ఇంధనం, కీలక ఖనిజాలు, వ్యవసాయం, విద్య, పరిశోధన, ఆవిష్కరణలతో పాటు ఇరు దేశాల ప్రజల మధ్య సంబంధాలపై ఈ చర్చల్లో ప్రధానంగా దృష్టి సారిస్తారు.

NSD

**JITENDRA - NATIONAL CONFERNCE**

జమ్మూ కాశ్మీర్‌లో ఈనెల 3వ తేదీన నిర్వహించనున్న జాతీయ పాలనా సదస్సును కేంద్ర మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్, రాష్ట్ర ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా కలిసి ప్రారంభించనున్నారు. “జిల్లాల సమగ్ర అభివృద్ధి - వికసిత్ భారత్ కోసం పాలనలో మార్పు” అన్న ఇతివృత్తంతో ఈ సదస్సును నిర్వహిస్తున్నారు. కేంద్ర పరిపాలనా సంస్కరణలు, ప్రజా ఫిర్యాదుల శాఖ ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తోంది.

NSD

**NAGPUR EXPLOSION**

మహారాష్ట్రలోని నాగ్‌పూర్ జిల్లా రావుల్‌గావ్ ప్రాంతంలో ఉన్న SBL ఎనర్జీ లిమిటెడ్‌లో భారీ పేలుడు సంభవించి 17 మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ విషాదకర ఘటనకు సంబంధించిన వివరాలను ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ సామాజిక మాధ్యమ వేదికగా వెల్లడించారు. ఈ పేలుడులో 17 మంది మరణించగా, మరో 18 మంది కార్మికులు తీవ్రంగా గాయపడ్డారు. పేలుడు సంభవించిన వెంటనే అక్కడ భారీగా మంటలు చెలరేగాయి. సమాచారం అందుకున్న వెంటనే జాతీయ విపత్తు ప్రతిస్పందన దళం, రాష్ట్ర విపత్తు ప్రతిస్పందన దళం బృందాలు ఘటనా స్థలానికి చేరుకునీ సహాయక చర్యలు చేపట్టాయి.

NSD

**WORLDWIDE PROTEST - KHAMENI DEATH**

ఇరాన్ అత్యున్నత నాయకుడు అయతొల్లా అలీ ఖమేనీ మరణ వార్తతో ప్రపంచ వ్యాప్తంగా నిరసనలు, సంతాప ప్రదర్శనలు చేపట్టారు. షియా కమ్యూనిటీలు ఈ పరిణామం పట్ల తీవ్ర ఆగ్రహం, ఆవేదన వ్యక్తం చేస్తున్నాయి. ఇరాన్ రాజధాని టెహ్రాన్‌తో పాటు ఇస్ఫహాన్, జంజన్ వంటి నగరాల్లో లక్షలాది మంది వీధుల్లోకి వచ్చి తమ నాయకుడికి నివాళులర్పించారు. ఈ క్రమంలో ఇరాన్‌లోని అత్యంత పవిత్రమైన జామ్‌కరన్ మసీదుపై ఎర్రజెండాను ఎగురవేశారు. ఖమేనీ మరణంపై ఇరాన్ వెలుపల కూడా భారీ ఎత్తున సంఘీభావ ప్రదర్శనలు జరిగాయి.

NSD

**ఐసీసీ టీ20 ప్రపంచకప్**

ఐసీసీ పురుషుల టీ20 క్రికెట్ ప్రపంచకప్‌లో భాగంగా కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్ లో భారత్, వెస్టిండీస్ జట్ల మధ్య జరుగుతున్న మ్యాచ్ లో భారత్ టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకుంది. సూపర్-8 దశలో భారత్‌కు ఇది చివరి మ్యాచ్. ప్రపంచకప్ సెమీఫైనల్ మ్యాచ్‌లు ఈనెల 4, 5 తేదీల్లో జరగనుండగా, ఫైనల్ మ్యాచ్ మార్చి 8వ తేదీన నిర్వహించనున్నారు.

NSD